నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
16 మే 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# బాలినేని కావ్యరెడ్డిని అరెస్టు చేయాలి

- వెంగముక్కలపాలెం బూత్‌లో టిడిపి నేతలపై చెప్పుతో దాడి
- రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్
- రాత్రి పూట దళితుల ఇళ్లపై విధ్వంసం
- గంజాయి బ్యాచ్ దాడిలో దళితవాసులకు గాయాలు
- వైసిపికి తొత్తులుగా పోలీసులు, వెంటనే డిజిపి స్పందించాలి
- కావ్యరెడ్డి, భాస్కర్‌రెడ్డిలపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- చర్యలు తీసుకోకుంటే ఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళన
- వెంగముక్కలపాలెంలో పర్యటించిన అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వెంగముక్కలపాలెం పోలింగ్ బూత్‌లో టిడిపి సానుభూతిపరులపై చెప్పుతో దాడి చేసిన బాలినేని కోడలు కావ్యరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ డిమాండ్ చేశారు. ఆ రాత్రి గ్రామంలో దళిత వాడపై గంజాయి బ్యాచ్ విధ్వంసం సృష్టించి, వారిపై దాడి చేయడం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం వెంగముక్కలపాలెం దళితవాడలో దామచర్ల పర్యటించారు. గంజాయి బ్యాచ్ చేతిలో ధ్వంసమైన ఇళ్ళు, గాయాల పాలైన వారిని దామచర్ల పరామర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఎన్నికల రోజున వెంగముక్కలపాలెం పోలింగ్ బూత్‌లో బాలినేని కోడలు కావ్యరెడ్డి హల్‌చల్ చేశారన్నారు. ఉదయం పూట బాలినేని ప్రణీత్‌రెడ్డి బూత్‌కి వచ్చారు. అదే సమయంలో అక్కడ టిడిపి వర్గీయులు ఏ అధికారంతో బూత్‌లోకి వస్తున్నారని ప్రశ్నించి, అడ్డగించారన్నారు. దీంతో అక్కడ నుండి ప్రణీత్‌రెడ్డి వెళ్లిపోయారు. అది మనసులో పెట్టుకొని సాయంత్రం పూట కావ్యరెడ్డి పోలింగ్ బూత్ వద్దకు వచ్చారు. ఉదయం ప్రణీత్‌రెడ్డిని అడ్డగించిన వారిపై గంజాయి బ్యాచ్ దాడికి దిగారు. అక్కడే ఉన్న



కావ్యరెడ్డి టిడిపి వర్గీయులను చెప్పుతో కొట్టింది. గంజాయి బ్యాచ్ దాడికి టిడిపి వర్గీయులు కూడా ధీటుగా జబాబు ఇచ్చారు. దీంతో అక్కడ నుండి వెళ్లిపోయాయి. అదే రోజు రాత్రి పూట 11.30 గంటల సమయంలో వెంగముక్కలపాలెం దళితవాడకి గంజాయి బ్యాచ్ వచ్చి వీరంగం సృష్టించారు. దళితులపై దాడికి పాల్పడ్డారు. దీంతో పలువురు గాయాలపాలైయ్యారు. ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని దామచర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కావ్యరెడ్డి, వారి అనుచరులు మిగతా 3లో



12 లో...



## గొప్ప సంకల్పంతో ప్రజలు ఓటు వేశారు: కలెక్టర్



4 లో...

## స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతను పరిశీలించిన బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీలు

# ప్రమాద ఘటనతో చెలించిన సాంబన్న

### బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: పసుమర్రు రోడ్డు ప్రమాదంలో బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బాసటగా నిలిచారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. 108 వాహనాలకు సమాచారం ఇచ్చి క్షతగాత్రులను పలు ఆస్పత్రులకు తరలించేలా చొరవ చూపారు. అత్యవసరమైన వారికి ఫస్ట్ ఎయిడ్ చేయించి గుంటూరు, చీరాల ఆస్పత్రులకు తరలించారు. అర్ధరాత్రి ఒకటిన్నర గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు క్షతగాత్రులను పరామర్శిస్తూ బాధితుల కుటుంబాలను ఓదారుస్తూ 16 గంటల పాటు నిర్విరామంగా ఆ కుటుంబాలకు పెద్దదిక్కుగా అండగా నిలిచారు. ప్రమాద ఘటనతో ఏలూరి సాంబశివరావు చెలించిపోయారు. ఓటు హక్కు తమ బాధ్యతని, ఓటు వేయాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్ర భవిష్యత్తు కోసం వచ్చి రోడ్డు ప్రమాద రూపంలో మంటల్లో చిక్కుకుని క్షతగాత్రులు కావడం ఆయన మనసును కలచి వేసింది. బాధిత కుటుంబాలకు తనున్నానంటూ భరోసా కల్పిస్తూ వారిని ఓదార్చారు.

#### తీరని వేదన మిగిల్చిన ప్రమాదం

రోడ్డు ప్రమాదంలో చెలరేగిన మంటల్లో చిక్కుకొని పలువురు మృత్యువాత పడటం తీరనివేదన మిగిల్చిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి పసుమర్రు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న ఆయన హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చొరవ చూపారు. క్షతగాత్రులు, వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకొని తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదం మృత్యు రూపంలో కబళించడం కలచివేసిందన్నారు. రోడ్డు ప్రమాదం ఘటన పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒకే మండలానికి చెందిన నలుగురు మృతి చెందడం మరువలేని దుర్ఘటన అని బాధను వ్యక్తం చేశారు. చిన్నగంజాం మండలం నీలాయపాలెంకు చెందిన కాశీ బ్రహ్మేశ్వరరావు, లక్ష్మి, ఖ్యాతి (శ్రీసాయి), గొనసపూడికి చెందిన దావులూరి శ్రీనివాస్ మృతి చెందడం ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం వ్యక్తం చేశారు. వాహన చోదకుల మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.





# పోలింగ్ బుత్‌ల వారీగా చీమకుర్తిలో పోలైన ఓట్లు వివరాలు

**– గోనేపల్లివారిపాలెంలో 96.55 శాతం భారీ పోలింగ్....**

**– గాడిపర్తివారిపాలెంలో 96.48 శాతం పోలింగ్**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణ మరియు రూరల్ ప్రాంతాలల్లో పోలింగ్ బూత్‌ల వారీగా చీమకుర్తిలో పోలైన ఓట్ల వివరాలు.....

పోలింగ్ బూత్ నంబరు 1 (దేవరపాలెం) లో 1215/1321- 91.98 శాతం
పోలింగ్ బూత్ నంబరు 2 (దేవరపాలెం) లో 1177/1271- 92.60 శాతం
పోలింగ్ బూత్ నంబరు 3 (నిప్పట్లపాడు) లో 980/1066- 91.93 శాతం
పోలింగ్ బూత్ నంబరు 4 (అయ్యపరాజుపాలెం)996/1069-93.17 శాతం
పోలింగ్ బూత్ నంబరు 5 (మర్రిచెట్లపాలెం)లో 799/868- 92.05 శాతం
పోలింగ్ బూత్ నంబరు 6 (ఎల్లయ్య నగర్)లో 469/507- 92.50 శాతం
పోలింగ్ బూత్ నంబరు 7 (బూదవాడ)లో 928/1029- 90.18 శాతం
పోలింగ్ బూత్ నంబరు 8 (చీమకుర్తి టౌన్) 1072/1217- 88.09 శాతం
పోలింగ్ బూత్ నంబరు 9 - 892/1029 - 86.69 శాతం
పోలింగ్ బూత్ నంబరు 10 - 1057/1281- 82.51 శాతం
పోలింగ్ బూత్ నంబరు 11 - 748/879 - 85.10 శాతం
పోలింగ్ బూత్ నంబరు 12 - 630/719 - 87.62 శాతం
పోలింగ్ బూత్ నంబరు 13 - 656/809 - 81.09 శాతం
పోలింగ్ బూత్ నంబరు 14 - 781/914 - 85.45 శాతం
పోలింగ్ బూత్ నంబరు 15 - 804/972 - 82.72 శాతం
పోలింగ్ బూత్ నంబరు 16 - 885/1101- 80.38 శాతం
పోలింగ్ బూత్ నంబరు 17 - 954/1182- 80.71 శాతం
పోలింగ్ బూత్ నంబరు 18 - 1140/1377- 82.79 శాతం
పోలింగ్ బూత్ నంబరు 19 - 907/1016- 89.27 శాతం
పోలింగ్ బూత్ నంబరు 20 - 703/769 - 91.42 శాతం
పోలింగ్ బూత్ నంబరు 21 - 939/1095- 85.75 శాతం
పోలింగ్ బూత్ నంబరు 22 - 669/879 - 76.11 శాతం
పోలింగ్ బూత్ నంబరు 23 - 821/1081- 75.95 శాతం
పోలింగ్ బూత్ నంబరు 24 - 789/940- 83.94 శాతం
పోలింగ్ బూత్ నంబరు 25 - 607/714- 85.01 శాతం
పోలింగ్ బూత్ నంబరు 26 - 626/857- 73.05 శాతం
పోలింగ్ బూత్ నంబరు 27 - 659/771- 85.47 శాతం
పోలింగ్ బూత్ నంబరు 28 - 532/661- 80.48 శాతం
పోలింగ్ బూత్ నంబరు 29 - 978/1135-86.17 శాతం
పోలింగ్ బూత్ నంబరు 30 - 718/832 - 86.30 శాతం
పోలింగ్ బూత్ నంబరు 31 (పాటిమీదపాలెం) 562/603- 93.20 శాతం
పోలింగ్ బూత్ నంబరు 32 (పాటిమీదపాలెం) 886/929 -95.37 శాతం
పోలింగ్ బూత్ నంబరు 33 (పి.నాయుడుపాలెం)984/1053-93.45 శాతం
పోలింగ్ బూత్ నంబరు 34 (పి.నాయుడుపాలెం)909/967 - 94.00 శాతం
పోలింగ్ బూత్ నంబరు 35 (పల్లామల్లి) 726/800 - 90.75 శాతం
పోలింగ్ బూత్ నంబరు 36 (పల్లామల్లి) 1058/1160- 91.21 శాతం
పోలింగ్ బూత్ నంబరు 37 (పల్లామల్లి) 1130/1263 -89.47 శాతం
పోలింగ్ బూత్ నంబరు 38 (గాడిపర్తివారిపాలెం) 713/739 - 96.48 శాతం
పోలింగ్ బూత్ నంబరు 39 (గాడిపర్తివారిపాలెం) 528/581 - 90.88 శాతం
పోలింగ్ బూత్ నంబరు 40 (గోనేపల్లివారిపాలెం) 392/406 - 96.55 శాతం
పోలింగ్ బూత్ నంబరు 41 (ఇలపావులూరు) 917/1004- 91.33 శాతం
పోలింగ్ బూత్ నంబరు 42 (ఇలపావులూరు) 448/467 - 95.93 శాతం
పోలింగ్ బూత్ నంబరు 43 (నేకునంబాదు) 693/752 - 92.15 శాతం
పోలింగ్ బూత్ నంబరు 44 (చంద్రపాడు) 1061/1161- 91.39 శాతం
పోలింగ్ బూత్ నంబరు 45 (చంద్రపాడు) 977/1058 - 92.34 శాతం
పోలింగ్ బూత్ నంబరు 46 (తొర్రగుడిపాడు) 985/1028 - 95.82 శాతం
పోలింగ్ బూత్ నంబరు 47 (బండ్లమూడి) 1105/1193- 92.62 శాతం
పోలింగ్ బూత్ నంబరు 48 (కె.వి.అగ్రహారం) 533/558 - 95.52 శాతం
పోలింగ్ బూత్ నంబరు 49 (ఎర్రగుడిపాడు) 684/716 - 95.53 శాతం
పోలింగ్ బూత్ నంబరు 50 (మంచికలపాడు) 935/1015- 92.12 శాతం
పోలింగ్ బూత్ నంబరు 51 (చీమలమర్రి) 641/696 - 92.10 శాతం
పోలింగ్ బూత్ నంబరు 52 (మైలవరం) 479/503 - 95.23 శాతం
పోలింగ్ బూత్ నంబరు 53 (ఆర్.ఎల్.పురం)1105/1242- 88.97 శాతం
పోలింగ్ బూత్ నంబరు 54 - 1160/1274- 91.05 శాతం
పోలింగ్ బూత్ నంబరు 55 (పులికొండ) 651/681 - 95.59 శాతం
పోలింగ్ బూత్ నంబరు 56 - 642/686 - 93.59 శాతం
పోలింగ్ బూత్ నంబరు 57 (చినరావిపాడు) 900/940 - 95.74 శాతం
పోలింగ్ బూత్ నంబరు 58 (బూసరపల్లి) 761/796 - 95.60 శాతం
పోలింగ్ బూత్ నంబరు 59 (మర్రిపాలెం) 387/413 - 93.70 శాతం
పోలింగ్ బూత్ నంబరు 60(మువ్వావారిపాలెం)1016/1111- 91.45 శాతం
పోలింగ్ బూత్ నంబరు 61 (కె.వి.పాలెం) 637/693 - 91.92 శాతం
పోలింగ్ బూత్ నంబరు 62 (కె.వి.పాలెం) 899/949 - 94.73 శాతం
పోలింగ్ బూత్ నంబరు 63(ఏలూరివారిపాలెం)750/820 - 91.46 శాతం
పోలింగ్ బూత్ నంబరు 64 (గోనుగుంట) 936/1049 - 89.23 శాతం
పోలింగ్ బూత్ నంబరు 65(గుడిపూడివారిపాలెం)421/459- 91.72 శాతం
పోలింగ్ బూత్ నంబరు 66 (జి.ఎల్.పురం) 665/695 - 95.68 శాతం
పోలింగ్ బూత్ నంబరు 67 (రామచంద్రాపురం)919/984 - 93.39 శాతం
పోలింగ్ బూత్ నంబరు 68 (పిడతలపూడి) 604/629 - 96.03 శాతం

# జిల్లాలో అద్దంకి అత్యధికశాతం పోలింగ్

## 88.24 శాతం పోలింగ్ నమోదు



అద్దంకి, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లాలోనే అద్దంకి నియోజకవర్గం పోలింగ్ లో అగ్రభాగాన నిలిచింది. ఎన్నికల అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం నియోజకవర్గంలో 88.24 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 244057 మంది ఓటర్లకు గాను 215375 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గడువు దాటిన తరువాత వచ్చారంటూ పోలింగ్ అధికారులు అనుమతించక పోవటంతో కొంతమంది ఓటర్లు నిరాశతో వెనుదిరిగారు. 2014లోజరిగిన ఎన్నికల్లో 90.25 శాతం, 2019లో 89.5 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా ఈసారి 88.24 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.పోలింగ్ శాతం పెంపుదలకు యువత ఓట్లే కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. పురుషుల కంటే స్త్రీ ఓటర్లు అధికంగా ఉన్నారు. నియోజకవర్గంలో 119570 మంది పురుషులు, 124475 మంది మహిళలు, 12 మంది ఇతర ఓటర్లుండగా ఓటుహక్కువినియోగించుకున్న వారిలో 105718 మంది పురుషులు, 109654 మహిళా ఓటర్లు, ముగ్గురు ఇతరులు ఉన్నారు. మొత్తం 298 పోలింగ్ కేంద్రాలకు గాను శింగరకొండపాలెం 144 పోలింగ్ బూత్ లో నూరుశాతం మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 329 మంది పురుషులు, 351మంది మహిళలున్న ఈ పోలింగ్ కేంద్రంలో నూరుశాతం ఓట్లు నమోదయ్యాయి. 298 పోలింగ్ కేంద్రాలకు గాను 132 బూత్ లలో 90 శాతం పైగా ఓటర్లు ఓట్లు వేశారు.

# 'ఏ పీ ఆర్ జే సి' లో భాష్యం విద్యార్థికి స్టేట్ 5వ ర్యాంక్



అద్దంకి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి.ఈ ఫలితాల్లో పట్టణంలోని బంగ్లా రోడ్ నందుగల భాష్యం పాఠశాలలో 2023-24 విద్యా సం.లో 10 వ తరగతి చదివిన విద్యార్థి ఆకుల విష్ణు తేజ స్టేట్ 5 వ ర్యాంక్ సాధించాడు. ఆ మేరకు బుధవారం ఉదయం పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి వి ఎస్ ఆర్ శాస్త్రి అభినందనలు తెలియజేశారు.

# పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: పొత్తూరి శివ దర్మపత్ని మాదవి వివాహాదినోత్సవం, ధర్మపత్ని మాధవి జన్మదినం సందర్భంగా మార్టూరు నగర పంచాయితీ పారిశుద్ధ కార్మికులకు బుధవారం చీరలు పంపిణీ చేశారు.

# డీవీ సురేష్ సేవలు అభినందనీయం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: సామాజిక సేవ కార్యక్రమాలకు రోటరీ క్లబ్ మాజి అధ్యక్షుడు దోగుపర్తి వెంకట సురేష్ చేస్తున్నసేవలు అభినందనీయమని రోటరీ క్లబ్ మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కొనియాడారు. దోగుపర్తి వెంకట సురేష్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం స్థానిక రోటరీ సామాజిక భవనంలో బుధవారం రోటరీ క్లబ్ మరియు ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియెట్‌లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన తుమ్మలపెంట ప్రవళిక అనే బాలికను వారి తల్లి దండ్రులను సన్మానించారు. ఈ



సందర్భంగా ప్రవళిలకకు రూ.5,166 నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రాన్ని, మిఠాయి పెట్టెను అంద జేసి, అభినందించారు. అదే విధంగా మండల పరిధిలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పది మంది బాల, బాలికలను సన్మానించి, పుష్ప గుచ్ఛం అంద జేసి వారికి మిఠాయి పెట్టెలు, ప్రశంసా పత్రాలతో పాటు ఒక్కొక్కరికి రూ.1,000 నగదు పారితోషకం అందజేసి, అభినందించి వారికి అల్పాహారం అందజేశారు. దీంతో పాటు రామస్థంభంలో పేదల అన్నదానం నిమిత్తం బియ్యం బస్తాను, గవర్నమెంట్ హాస్పటల్‌లోని బాలింతలకు వారి వెంట వచ్చిన వారికి అన్నదానం నిమిత్తం రూ.2.500లు వూర మస్తాన్‌రావు ఛారిటబుల్ ట్రస్టుకు అందజేశారు. అనంతరం రోటరీ క్లబ్ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పుట్టిన రోజు జరుపుకుంటున్న దోగుపర్తి వెంకట సురేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీరాములు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, బి హేమంత్‌కుమార్, మేడూరి శేషసాయి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు రోటరీ మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 16 నుండి అనగా నేటి నుండి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉప్పుగుండూరు గ్రామంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ క్రీడా ప్రాంగణంలో ఉప్పుగుండూరు విద్యానగర్ జె వైఎస్ రాజేష్ ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు పూర్తి వివరాలకు జి.అశోక్ 8886933272, ఏ.వినోద్ 9553677108, జి.శ్రీకాంత్ 9542550428 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# కనిగిరిలో టిడిపి జెండా ఎగరడం ఖాయం

## - మొక్కవోని దీక్షతో జెండా మోసిన నేతలకు అభినందనలు తెలిపిన పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాల్లో కనిగిరి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరడం ఖాయం అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్యతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనిగిరి టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 20 వేల ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. గడిచిన ఐదేళ్లలో కార్యకర్తలకు ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదురైన మొక్కవోని దీక్షతో జెండా మోసిన నాయకులు కార్యకర్తలకు పువ్వాడి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో భాగస్వాములైన టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు అండగా టిడిపి: ఏలూరి



దర్శి, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని తూర్పు వీరయపాలెం చిన్నారి పాప సాయిశ్రీ కుటుంబాన్ని ఎమెల్యే ఏలూరి సాంబ శివ రావు పరామర్శించారు. మృతల కుటంబానికి అండగా టిడిపి ఉంటుందని అన్నారు. విక్రమ్ నారాయణ రావు, పరిటాల వెంకట్ చౌదరి, కొండ్రగుంట శ్రీహరి బాబు, టిడిపి నాయకులు రాష్ట్ర కారుమంచి కృష్ణ, అబ్దుల్, న్యాయవాది పరిటాల సురేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మణికంఠ జన్మదినం సంధర్భంగా అయ్యప్ప ఆలయంలో అన్నదానం



పొదిలి,మేజర్ న్యూస్: జనచైతన్య న్యూస్ రిపోర్టర్ కాకునూరి శ్రీను,రాజీల కుమారుడు కాకునూరి వెంకట మణికంఠ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో కాకునూరి శ్రీను కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పుట్టిన రోజు వేడకల్లో పలువురు పాల్గొని చిన్నారి వెంకట మణికంఠకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు సరేళ్ళు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో కాకునూరి శ్రీను కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వంలో మన హక్కులను సాధించుకుందాం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: నూతన ప్రభుత్వంలో యానాది కార్పొరేషన్, నెల్లూరు ఐటిడిఏ ని పొడిగించడం, ఎస్టీ కమిషన్, మత్స్యకార శాఖలలో డైరెక్టర్ వంటి పదవులు సాధించుకొని, యానాదుల అభివృద్ధికి తోడ్పడుద్దాం అన్నారు యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరు వీధుల శంకర్ ప్రసాద్. బాపట్ల మండలం మహాత్మజిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శంకర ప్రసాద్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో యానాదులు అభివృద్ధికి, కనీస అవసరాలు అమలుగాక ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాద యాత్రలో ఇచ్చిన హామీలు నేరవేర్చకపోవడం వల్ల, ఎన్ డి ఏ కూటమి యానాదులు గురించి యానాది కార్పొరేషన్, నామినేటెడ్ పదవులలో గుర్తింపు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, లోన్స్ వంటి స్పష్టమైన హామీ ఇవ్వడం వల్ల ఎన్ డి ఏ కూటమి, జనసేన, టిడిపి బిజెపి ల ఎమ్మెల్యే, ఎం పి అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన యానాది సోదరి, సోదరులకు ధన్య వాదాలు తెలియపరుస్తూ, రాబోయే రోజుల్లో నూతన ప్రభు త్వంలో యానాది కార్పొరేషన్, నెల్లూరు ఐటిడిఏ ని పొడిగి ంచడం, ఎస్టీ కమిషన్, మత్స్యకారశాఖలలో డైరెక్టర్ వంటి పదవులు సంపాదించుకొని, యానాదుల అభివృద్ధికి తోడ్ప డుద్దాం అన్నారు.

ఈ కార్యక్రమంలో యకసిరి అంజి బాబు, జున్ను మురళి, యకసిరి జాలయ్య, పొట్లూరి వెంక టేశ్వర్లు తదితర యానాది సంఘాల నాయకులు పాల్గొన్నరు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీరామకృష్ణ సేవాసమితిలో వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరావు సహకారంతో కర్లపాలెం మండలంలో 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బుధవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో అత్యధిక మార్కులు సాధించిన డోగుపర్తి తులసి అక్షయ ,త్రివేణి అమృత (కర్లపాలెం పబ్లిక్ స్కూల్ ),పేరాల సాయి తేజశ్రీ ( శ్రీ భార్గవి హైస్కూల్), షేక్ రిహాన్ (చింతాయపాలెం జడ్పి హైస్కూల్), షేక్ జాస్మిన్ (హై వెండ్ హైస్కూల్) విద్యార్థులను అభినందించి జ్ఞాపికను, నగదు పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు ,పెనుమెత్స బాపిరాజు రావి సుభాష్ రెడ్డి ,జిడుగు వెంకటేశ్వర్లు ,తుమ్మల శ్రీనివాసరావు, ఆలపాటి రమణారావు ,తునుగుంట్ల వెంకట సుబ్బారావు, లలిత బాబు, కాటూరి బాజి తదితరులు పాల్గొన్నారు.

# బాలినేని కావ్యరెడ్డిని అరెస్టు చేయాలి

**మొదటి పేజీ తరువాయి** దాడి చేసినట్లు వీడియో క్లిపింగ్స్ ఉన్నా పోలీసులు మాత్రం మౌనంగా ఉండటం విడ్డూరంగా ఉందన్నారు. కొంత మంది పోలీస్ అధికారులు వైసిపికి తొత్తులుగా వ్యవహరిస్తు వారిని కొమ్ము కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై డిజీపి స్పందించాల న్నారు. ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని దామచర్ల చెప్పారు. వెంగముక్కలపాలెం ఘటనలో బాలినేని కోడలు బాలినేని కావ్యరెడ్డి, బాలినేని వియ్యంకుడు భాస్కర్‌రెడ్డిపై అట్రాసిటి కేసులు నమోదు చేసి, దళితవాడపై దాడికి పాల్పడిన గంజాయి బ్యాచ్‌ను పట్టుకొని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దామచర్ల డిమాండ్ చేశారు. రాబోయేది ఎన్డీయే ప్రభుత్వం, వైసిపికి తొత్తులుగా వ్యహరిస్తున్న పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తామని హెచ్చరించారు.

దామచర్ల వెంట బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, టిడిపి నాయకులు ఎద్దు శశికాంత్ భూషణ్, పెద్దిరెడ్డి, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, ముఖ్య నేతలు, డివిజన్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# పిల్లలకు వడదెబ్బ చాలా ప్రమాదకరం... వేసవిలో డీహైడ్రేషన్ లక్షణాలను ఇలా గుర్తించండి...

వేసవి కాలంలో వేడిగాలులు కూడా పెరుగుతాయి. అటువంటి వాతావరణంలో, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే వారి సున్నితమైన ఆరోగ్యం త్వరగా ప్రభావితమవుతుంది. డీహైడ్రేషన్ అంటే హీట్ వేవ్ వల్ల శరీరంలో నీరు లేకపోవడం అనేది పిల్లల్లో సాధారణ సమస్య. సమస్య ఏమిటంటే చాలా సార్లు పిల్లలకు దాహం వేయదు,



వేసవి కాలంలో వేడిగాలులు కూడా పెరుగుతాయి. అటువంటి వాతావరణంలో, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే వారి సున్నితమైన ఆరోగ్యం త్వరగా ప్రభావితమవుతుంది. డీహైడ్రేషన్ అంటే హీట్ వేవ్ వల్ల శరీరంలో నీరు లేకపోవడం అనేది పిల్లల్లో సాధారణ సమస్య. సమస్య ఏమిటంటే చాలా సార్లు పిల్లలకు దాహం వేయదు, లేదా వారు చెప్పలేరు. అటువంటి పరిస్థితిలో, తల్లిదండ్రులు పిల్లలలో డీహైడ్రేషన్ లక్షణాలను గుర్తించడం చాలా ముఖ్యం, తద్వారా వారికి సకాలంలో నీరు ఇవ్వడం లేదా వైద్య సలహా తీసుకోవడం ద్వారా వారి పరిస్థితి మరింత దిగజారకుండా కాపాడుతుంది.

వేసవిలో పిల్లలలో డీహైడ్రేషన్ ప్రారంభ లక్షణాలు

శిశువులలో తక్కువ తడి డైపర్లు, పెద్ద పిల్లలలో మూత్రం ముదురు పసుపు రంగు డీహైడ్రేషన్ సంకేతాలు కావచ్చు.

పిల్లల నోరు పొడిబారడం లేదా నాలుకను పదే పదే బయటకు అంటుకోవడం డీహైడ్రేషన్ లక్షణాలు.

విపరీతంగా అలసటగా అనిపించడం లేదా ఎటువంటి కారణం లేకుండా బలహీనంగా కనిపించడం కూడా డీహైడ్రేషన్‌కు సంకేతం.

ఎండలో ఆడుకోవడం లేదా ఎక్కువసేపు బయట ఉండడం వల్ల డీహైడ్రేషన్ వల్ల పిల్లల్లో తలనొప్పి, తల తిరగడం వంటివి వస్తాయి.

చిన్న పిల్లల్లో కన్నీళ్లు తగ్గడం లేదా ఏడవకపోవడం కూడా డీహైడ్రేషన్ లక్షణం కావచ్చు.

అధిక డీహైడ్రేషన్ లక్షణాలు

పిల్లల కళ్ళు వాలిపోవడం, వాటిలో మెరుపు లేకపోవడం తీవ్రమైన డీహైడ్రేషన్ సంకేతం.

ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండా అధిక జ్వరం తీవ్రమైన డీహైడ్రేషన్ లక్షణం కావచ్చు.

వడ దెబ్బ నుండి పిల్లలను రక్షించే మార్గాలు

పిల్లలకు దాహం అనిపించకపోయినా తరచుగా నీరు ఇస్తూ ఉండండి.

ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఎప్పుడూ వాటర్ బాటిల్‌ను మీతో ఉంచుకోండి.

వదులుగా, కాటన్ దుస్తులను ధరించండి.

మధ్యానం ఎండలో బయటకు వెళ్లడం మానుకోండి.

పిల్లలకు చల్లని పండ్లు, ద్రవపదార్థాలు ఉండేలా చేయండి.

# మార్కెట్‌లోకి మహీంద్ర ఎక్స్‌యువి త్రీ ఎక్స్‌వో కారు

## - కారును ఆవిష్కరించిన ఆర్టీఏ ఆర్.సుశీల



ఒంగోలు, మేజర్‌న్యూస్: మార్కెట్‌లోకి మహీంధ్ర ఎక్స్‌యువి త్రీ ఎక్స్‌వో కారు వచ్చేసింది. బుధవారం నగర పరిధిలోని త్రోవగుంట వద్ద మహీంద్ర షోరూంలో నూతన వాహనాన్ని డిప్యూటి ట్రాన్స్‌ఫోర్ట్ కమిషనర్ ఆర్. సుశీల ఆవిష్కరించారు. ముందుగా అతిథిగా హాజరైన ఆర్. సుశీలను మహీంద్ర షోం నిర్వహకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ మార్కెట్‌లోకి నూతన హంగులతో మహీంధ్ర ఎక్స్ యువి 3ఎక్స్‌వో కారు రావడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా సిఈవో కె.యశ్వంత్ మాట్లాడుతూ మంచి ఫిట్‌నెస్‌తో, సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఎక్స్‌యువి త్రీఎక్స్‌వో కారు అందరిని ఆకట్టుకుంటుందన్న నమ్మకం ఉందన్నారు. అనుకూలమైన ధరలకు కారు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కె.మణి చంద్ర, సేల్స్ మేనేజర్ పి.శేషుబాబు, బి.శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

# ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్



పొదిలి, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనపై ఎంతో నమ్మకం ఉంచుకొని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డిల విజయాన్ని కాంక్షిస్తూ ఓటు వేసిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి భాస్కర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఆహ్వానాన్ని మన్నించి ఆర్యవైశ్య ఆత్మీయ సదస్సును ఊహకి అందని విధంగా ఎల్లప్పుడూ గుర్తుండి పోయేలా ఆర్యవైశ్య సదస్సుని విజయవంతం చేశారని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు చేసిన ఈ జీవితాంతం గుర్తుంచుకుంటానని గునుపూడి భాస్కర్ అన్నారు. 2024 సార్వత్రిక ఎలక్షన్లలో ప్రతి ఆర్యవైశ్యులు కదలి వచ్చి ఎండని క్యూని లెక్క చేయకుండా తన విన్నపాన్ని మన్నించి ఆర్యవైశ్యులందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీలో తన కీర్తిని పెంచినందుకు సర్వదా కృషి చేసిన అందరికీ రుణపడి ఉంటాననీ గునుపూడి భాస్కర్ చెప్పారు.

# మార్కాపురం నియోజకవర్గ ప్రజలందరికి కృతజ్ఞతలు

## ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్



మార్కాపురం, మేజర్‌న్యూస్: గడచిన 45రోజులు నా మీద ఉన్న ప్రేమ అభిమానంతో మాతో కలిసి ప్రచారం మొదలుకుని ఎన్నికల పర్వం చివర వరకు మా వెంట నడిచి, నాకు వెన్నుధన్నుగా నిలిచిన మార్కాపురం, తర్లపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, ఇండియా కూటమి లోని భాగస్వామ్యులైన సిపిఎం, సిపిఐ, ఆప్ నాయకులు కార్యకర్తలు,అభిమానులకు మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సయ్యద్‌జావిద్ అన్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్,జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్ రెడ్డి ఆశీస్సులతో మార్కాపురం నియోజకవర్గ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం అనుక్షణం తన వంతు పాటుపడతానని హామీ ఇచ్చారు.

## భారీ మెజార్టీతో ఆనందబాబు గెలుపు తథ్యం: షాలెం రాజు



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల లో వేమూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ కూటమి ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు భారీ మెజారిటీతో గెలుపు తథ్యమని తెలుగుదేశం పార్టీ నేత,గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెం రాజు దీమా వ్యక్తం చేశారు. బుధవారం అమృతలూరులో విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లో ఆనంద బాబుకు మెజారిటీ స్పష్టంగా వస్తుందన్నారు.వేమూరు నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా,మంత్రిగా ఆనందబాబు చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే ఆయన గెలుపుకు తార్కాణంగా నిలుస్తాయన్నారు.రాష్ట్రంలో గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అరాచకాలపై ప్రజలు పూర్తిగా విసుకు చెందారని ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనపడిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కూటమి స్పష్టమైన మెజారిటీతో చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఓటమి భయంతోనే వైసిపి అరాచకాలకు పాల్పడుతుందని ఓటమి భయంతోనే ఇటువంటి చర్యలకు వైసీపీ నేతలు ఉపక్రమిస్తున్నారని విమర్శించారు. వేమూరు నియోజకవర్గం లో గడచిన ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధి జరగకపోగా అరాచక శక్తులు పెట్రేగిపోయి అవినీతిమయం చేశారని షాలేం రాజు విమర్శించారు. గడచిన వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనకు ప్రజలు తగిన తీర్పునిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.వేమూరు నియోజకవర్గంలో ఆనందబాబు ఎ టువంటి అవినీతి మరకలు లేని నాయకుడిగా నియోజకవర్గ ప్రజల విశ్వాసం పొందారని నియోజ కవర్గంలో ఎక్కడా లేని విధంగా భారీ స్థాయిలో తెలుగు దేశం పార్టీలో చేరికలే ఆనంద్ బాబు గెలుపుకు నిదర్శన మని షాలెంరాజు గుర్తు చేశారు.అందుకోసమే ఆనంద బాబు గెలుపు సునాయాసంగా మారిందని ప్రజలు పూర్తి విశ్వాసంతో ఆనంద బాబుకు ఓటు వేసి గెలిపిస్తున్నారని షాలెం రాజు పేర్కొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలలో వైయస్సార్సీపీదే విజయం



భట్టిప్రోలు,మేజర్న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో విజ యం వైఎస్ఆర్సిపిదేనని భట్టిప్రోలు ఎంపీపీ దాపూరి వెంకటలలిత మల్లేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న ఓటింగ్ను అడ్డుకునేందుకు కుట్రలు, కుతం త్రాలు, దౌర్జన్యాలు, దాడులకు ప్రతిపక్ష పార్టీల వారు తెగబడ్డారని,ఇది గమనించిన ప్రజలు తిరుగుబాటు చేయడం వల్ల తోక ముడుచుకుని వెళ్లిపోయారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఓటర్లు పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా వైఎస్ఆర్సిపి మెరుగైన ఆదిపత్యాన్ని ప్రతి నియోజకవర్గంలో సాధిస్తుందన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు, మహిళలకు గత ఐదేళ్ల పాలనలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని,ఈ నేపథ్యంలో ఓటు వినియోగించుకుని పెత్తందారులకు బుద్ధి చెప్పేందుకు పేదలు ముందుకు వచ్చారన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలు వైసిపి కి అండగా నిలబడి ఓట్లు వేశారని చెప్పారు.వైసిపి విజయం సాధిస్తుందని తెలిసి తట్టుకోలేని తెలుగుదేశం పార్టీ శ్రేణులు,వైసీపీ ఎమ్మెల్యేలను, నాయకులను, కార్యకర్తల ను లక్ష్యంగా చేసుకొని భౌతిక దాడులకు పాల్పడటం దురదృష్టకర మన్నారు.గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు 650 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని,కానీ నేడు జగన్మోహన్ రెడ్డి 99 శాతం నెరవేర్చారని తెలియపరిచారు. వేమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్ బాబు ఘన విజయం సాధించి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని తెలియపరిచారు. వైసీపీ నాయ కులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఓటు హక్కు వినియో గించి వైసీపీ విజయం పొందడానికి సహకరిం చిన వారం దరికీ నా కృతజ్ఞతలని ఆమె తెలియజేశారు.

# యథేచ్ఛగా అక్రమాలు







### పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

కంభం, మేజర్న్యూస్: పట్టణంలో పేరు గాంచినా కంభం చెరువు ప్రధాన పంట కాలువలను అక్రమదారులు ఆక్రమించుకొని పక్కా గృహాలు, అలాగే రేకుల షెడ్లను నిర్మించుకున్నారు. కంభం నుంచి అర్ధవీడు వెళ్లే దారిలో ఉన్న నక్కల గండి నుంచి వచ్చే కాలువ స్టార్ సినిమా హాల్ పక్కనే ఉన్న ప్రధాన పంట కాలువ, బోడీ స్కూల్ పక్కనే ఉన్న ప్రధాన పంట కాలువ, కంభంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న పంట కాలువ, వాసవి స్కూల్ వెనుక ఉన్న పంట కాలువ, రవిపాడు ప్రధాన రహదారి పక్కనే ఉన్న కాలువ, ఇరువైపులా అలాగే కంభం సమీపంలో ఉన్న నల్లవాగు కాలువ మధ్యలో అక్రమంగా రేకుల షెడ్లను నిర్మించి అలాగే ఆక్రమించి పంట కాలువపై అక్రమ నిర్మాణాలు చేపట్టారు. గతంలో 20 అడుగుల వెడల్పు ఉన్న ఈ పంట కాలువలు పది అడుగులకు కుదించి పోవడంతో పంట కాలువలలో నీరు వెళ్ళు టకు కష్టంగా మారింది 20 సంవత్సరాలకు పూర్వం పంట కాలువల గేట్లపై లారీలు ట్రాక్టర్లు వెళ్ళేవి ప్రస్తుతం ఆక్రమణ వలన ద్విచక్ర వాహనాలు వెళ్ళు టకు కూడా దారి లేకుండా పోయింది. దీనికి తోడు పంట కాలువాలలో దిట్టంగా చిల్ల చెట్లు పెరగడంతో పాటు అక్రమంగా గృహాలలోని మురికి నీరు అంతా పంట కాలువలలో వదిలేయడం ద్వారా మురికి కాలువలగా మారాయి కంభం మండల సర్వసభ్య సమావేశాలలో పలువురు సర్పంచులు ఇరిగేషన్ పంట కాలువలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని అలాగే కొందరు పంట కాలువలను కూల్చి వాటిపై గృహాలు రేకుల షెడ్లు నిర్మించుకున్న ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వెక్తం చేసిన సందర్భాలు కోకొల్లలు. అయినా అధికారులలో ఎటువంటి చలనం లేకుండా పోయింది అని ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి పంట కాలువలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించి పంట పొలాలకు సజావుగా నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు, ఇరిగేషన్, డిఈ జాకీర్ అహ్మద్ను సూర్య ప్రతినిధి వివరణ కోరగా కంభం పట్టణంలో ప్రధాన పంట కాలువలను ఆక్రమించుకొని నిర్మించుకున్న అక్రమ కట్టడాలపై కంభం పట్టణ ఇరిగేషన్, డిఈ జాకీర్ అహ్మద్ తెలియపరచిన లేదా సమాచారం అందించినా తన సిబ్బందితో కలిసి వెళ్లి అక్రమ కట్టడాలను పరిశీలించి వాటిని తొలగించే చర్యలు చేపడతామని తెలిపారు.

## ఘనంగా ఎల్లమ్మ అమ్మవారి 25వ ఆరాధన మహోత్సవం

వేటపాలెం, మేజర్న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ఎల్లమ్మ అమ్మవారి 25వ. ఆరాధన మహోత్సవ సందర్భంగా అమ్మవారికి పిచ్చుక శ్రీనివాసరావు ధర్మపత్ని హైమావతి బ్రహ్మశ్రీ యారాసు నాగార్జున శాస్త్రి ఆధ్వర్యంలో విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యారాసు నాగార్జున శాస్త్రి మాట్లాడుతూ ఎల్లమ్మ అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 9 గంటలకు అమ్మవారి కలిశ స్థాపన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకము, నూతన వస్త్ర అలంకరణ, సహస్రనామ కుంకుమార్చన జరిగినది. భజన బృందంచే అమ్మవారికీ భజన కాలక్షేపం జరిగింది. ఈ కార్యక్రమంలో చివరగా అన్న సంతర్పణ నిర్వహించడం జరిగింది. గ్రామంలోని మహిళా భక్తులు విశేషంగా వచ్చి అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం కూడా జరుగును అని ఈ సందర్భంగా తెలిపారు.





## పల్టీలు కొట్టిన ఆటో

◆ 10 మందికి గాయాలు ◆ ఒకరి పరిస్థితి విషమం

కర్లపాలెం, మేజర్న్యూస్: జాతీయ రహ దారిపై ప్రమాదవశాత్తు ఓ ఆటో పల్టీ కొట్టగా ఆటోలో ఉన్న పలువురికి గా యాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన కర్లపాలెం మండలంలో చోటు చేసుకొంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం కర్లపాలెం మండలం లోని నల్లమోతువారిపాలెం సత్యవతి పేట నేషనల్ హైవేపై నిజాంపట్నం ప్రాంతానికి చెందిన ఆటో ఏపీ 39 హెచ్ 1182 నెంబర్ గల ఆటో వస్తూ పక్కనే ఆగి ఉన్న బైకును ఢీకొని పల్టీలు కొట్టిం ది. ఆటోలో దాదాపు పదిమంది ప్రయా ణికులు ఉన్నారు.9 మందికి గాయాలు కాగ ,ఒకరి పరిస్థితి విష మంగా ఉన్నట్లు తెలిపారు. గాయపడిన వారిని 108 వాహనంలో బాపట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆటో నిజాం పట్నంకి చెందినదిగా అక్కడ ఉన్న స్థానికు లు తెలి పారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆటో ను పోలీసు స్టేషన్ కు తరలించారు.

## స్ట్రాంగ్ రూమ్ ల భద్రతను పరిశీలించిన బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ





బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత ఏర్పాట్లను మే 15 న బుదవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ను సందర్శించి 6 నియోజకవర్గాల స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పుటేజ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికల కౌం టింగ్ సమయంలో కౌటింగ్ హాలుల వద్ద తీసుకోవా ల్సిన భద్రత ఏర్పాట్లు, బారికేటింగ్ ఏర్పాటు, కౌంటింగ్ హాలులోకి ఏజంట్లు వెళ్ళుటకు, వచ్చుటకు మార్గాలు ఏవిధంగా ఏర్పాటు చెయ్యాలి తదితర విషయాల గురించి ఇరువురు పోలీస్, రెవెన్యూ అధికారులతో చర్చించి తగిన సూచనలు ఇచ్చారు.అనంతరం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో ఏర్పాటు చేసిన పటిష్టమైన మూడంచెల భద్రత ఏర్పా ట్లను పరిశీలించారు. మొదటి అంచెలో కేంద్ర సాయు ధ బలగాలు (ఐటీబీపీ), రెండో అంచెలో ఆర్మ్డ్ రిజర్వ్ బలగాలు, మూడో అంచెలో స్థానిక సివిల్ పోలీసులను మోహరించారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లు, సెక్యూరిటీ, కారిడార్, సీల్డ్ వేసిన డోర్లను కవర్ చేసే విధంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చెయ్యబడిన సీసీటీవీ కవరేజీతో సహా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిం చడానికి గెజిటెడ్ అధికారులతో పాటు, పోలీసు అధి కారులు 24 గంటలు అప్రమత్తంగా వుండాల న్నారు. స్ట్రాంగ్ రూమ్స్ ఎంట్రెన్స్ గేట్ లోపలికి , పరిసరాలలోకి గుర్తింపు కార్డులు లేని వ్యక్తులు,అనధికార వ్యక్తులు, ఇతరుల వాహనాలకు అనుమతించరాదని,రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి ఏజెంట్లను ఔటర్ పెరిమీటర్ వరకు మాత్రమే అనుమతించాలని పోలీస్ అధికారుల కు సూచించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద విధులు నిర్వహి ంచే అధికారులు, సిబ్బంది నిత్యం అప్రమత్తంగా వ్యవ హరించాలని, ఎవరైనా విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తే వారిపై శాఖపరమైన చర్యలకు ఉపేక్షిస్తామని హెచ్చరించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బాపట్ల డిఎస్పీ సి.హెచ్.మురళీకృష్ణ, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, బాపట్ల రూరల్ సీఐ వై.శ్రీహరి ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## భావనారాయణ స్వామి 1431 వ బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఆహ్వానం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ మత్సుందరవల్లి రాజ్య లక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి 1431 వ నవాహ్నిక బ్రహ్మోత్సవములు .ది:15-05-2024 బుధ వారం నుండి ది:30-05-2024 వరకు క్షీర భావనా రాయణ స్వామి వారి బ్రహ్మోత్సవములు, గ్రామోత్సవ ములు నిర్వహించబడును. బుధవారం ఉదయం తిరు మంజనోత్సవము సాయంత్రం ఏడు గంటలకు అశ్వ వాహనము, పెండ్లి కుమారుని ఉత్సవము, అంకురా రోపణ, ధ్వజారోహణము, భక్తులకు ప్రసాద వినియో గము జరిగినది. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టిఖర్చులకు నగదు అందజేత



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలోని మేకలవారిపాలెంలో మేకల రాజు అనారో గ్యంతో మృతిచెందారు. పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పేరలి బాలకృష్ణమూర్తి సహకారంతో 5000 రూపాయల నగదు మృతుని బంధువులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ పేరలి శ్రీనివాసరావు, గెరా ఏసుబాబు, కాగిత విజయరాజు ,వడ్లమూడి మల్లికార్జున్ ,మద్దిబోయిన బుల్లియ్య, మద్దిబోయిన మల్లయ్య ,మేకల విక్టర్ బాబు,బాబావలి ,సుభాని ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల శాఖ గ్రంధాలయం లో ఈ నెల 15 నుంచి జూన్ 7 వరకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు బుధవారం తెలిపారు. ప్రతి ఏడాది లాగానే గ్రంథాలయంలో జరిగే పలు రకాల సాంస్కృతి కార్యక్రమాల తోపాటు గ్రంథాలయంలో పుస్తక పఠన సంపదను వినియోగించుకోవాలని కోరారు. మొదటిరోజు సందర్భంగా విద్యార్థుల చేత నీతి కథల పుస్తకాలను గ్రంథపాలకుడు చదివించారు.

## గడ్డం వారి పెళ్లి వివాహ వేడుకల్లో పలువురు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గడ్డ ం తిరపతయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పలువురు రిపోర్టర్స్ బాబన్న, కొండ్రు ప్రసాదు, కొటికల బాల బాదుర్ల, మురహరి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చీకటి వెంకటసుబ్బయ్య పాల్గొని పెండ్లి కూతురుని దీవించారు.

# ఆశల పల్లకిలో ఆయా పార్టీల అభ్యర్థులు

- అంతర్మధనంలో రాజకీయపార్టీలు
- ఊహకు అందని ఓటరు నాడి
- గెలుపు పై అధికార, ప్రతిపక్ష పార్టీలలో ఆందోళన
- ఈవీఎంలలో నిక్షిప్తమైన ప్రజల తీర్పు, నేతల భవిష్యత్తు
- ఓట్లకు పోటెత్తిన ప్రజానీకంపై భిన్న వాదనలు

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఓటింగ్ శాతం పెరగడంతో ప్రధాన పార్టీ అభ్యర్థులు విజయం మాదే మాదే అంటూ ఆశల పల్లకిలో ఊగిసలాడుతున్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద కిక్కిరిసిన మహిళా ఓటర్ల మద్దతు సంక్షేమ ప్రభుత్వానికా....? కూటమికా .....? అనే సందిగ్దంలో నాయకులు ఉన్నారు.

క్యూలైన్లలో సందడి చేసిన లక్షలాది మంది నిరుద్యో గులు, వేలాది మంది నూతన ఓటర్ల మద్దతు ఎవ్వరికి దక్కేనో ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా అధిక సంఖ్యలో హైదరాబాద్, బెంగళూరు, మద్రాస్ ఇతర రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఓటు వేయటనికి వచ్చిన వేలాది మంది ఓటర్లు పట్టం కట్టేది ఎవరికో ఇలా రకరకాల చర్చలు, డిబేట్లు స్థానిక నాయకుల సందేహాలు ఎగ్జిట్ పోల్స్ పేరుతో సోషల్ మీడియాలో వస్తున్న సర్వేలు నియోజకవర్గ రాజకీయాలను హీటెక్కిస్తున్నాయి. 2019 ఎన్నికలలో నియోజకవర్గంలో 1,86,123 ఓట్లు పోలవగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ కు 89975 ఓట్లు రాగా అప్పటి వైయస్సార్ పార్టీ అభ్యర్థి మోపిదేవి వెంకటరమణ రావుకు 78,420 లభించాయి జనసేన పార్టీ నుంచి పోటీ చేసిన కమతం సాంబశివరావుకు 11761 ఓట్లు రాగా అనగాని సత్యప్రసాద్ 11,555 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అప్పటి పోలింగ్ శాతం 81% గా నమోదయింది ప్రస్తుత ఎన్నికలలో మొత్తం 2,27,232 మంది ఓటర్లు ఉండగా పురుషులు మొత్తం 111240 ఓట్లు ఉండగా 92373 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్త్రీలు 1,15,979 మంది ఉండగా 95300 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం 82.59% నమోదయింది. గత ఎన్నికలకు ప్రస్తుత ఎన్నికలకు ఒక శాతం పైగా అదనంగా నమోదవడంతో పార్టీ అభ్యర్థులలో ఉత్కంఠత నెలకొంది. ట్రాన్స్ జెండర్స్ 13 ఓట్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 187100 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.సార్వత్రిక ఎన్నికల సంగ్రామం ముగిసింది. అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. సిద్ధం సభల పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజాగళం పేరుతో చంద్రబాబు నాయుడు, వారాహి విజయ యాత్రల పేరుతో పవన్ కళ్యాణ్ , యువగళం పేరుతో లోకేష్, న్యాయ యాత్ర పేరుతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి తాము అధికారంలోకి వస్తే సుపరిపాలన అందిస్తామని హోరా హోరీ ప్రచారం చేశారు. మే 13న జరిగిన ఎన్నికల్లో యుద్ధ వాతావరణం తలపించే రీతిలో ఓటర్లు పోలింగ్ స్టేషన్లకు పోటెత్తారు. ఓటర్ నాడిని అంచనా వేయడంలో అధికార ప్రతిపక్ష పార్టీలు అంతర్మధనంలో పడ్డాయి. ఎవరికి వారు అధికారం తమదేనని ఊహ జనిత లెక్కలతో మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడానికి అసలు కారణాలేంటో అంచనా వేయటంలో రాజకీయ మేధావులు తర్జనభర్జన పడుతున్నారు. పోలింగ్ సరళి ఉధృతంగా మారడానికి అనేక కారణాలను అంచనా వేసి చెప్తున్నారు. సంక్షేమ పథకాలు ప్రభావితం చేశాయా.. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉందా..? కూటమి మేనిఫెస్టో ప్రభావితం చేసిందా...? ఇలా ఎవరికి తోచిన విధంగా వారు అంచ నాలు వేస్తూ గెలుపు పై లెక్కలు వేసుకుంటున్నారు. మహిళా ఓటర్లు బారులు తీరి ఓట్లు వేయటాన్ని అధికార పార్టీ తమకు అనుకూలంగా మార్చుకొని సంక్షేమ పథకాలు మహిళా ఓటర్లను ప్రభావితం చేశాయని చెప్తుండగా, కూటమి నేతలు మాత్రం సంవత్సరానికి మూ డు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం హామీలు మహిళలను ఆకర్షించాయని చెప్తున్నారు.కొత్తగా ఓటు హక్కు పొందిన నూతన ఓటర్లు లకు ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్ పై క్రేజ్ ఉందని, అధికార పార్టీ ప్రచారం చేస్తుండగా, కూటమి మాత్రం 18 సంవత్సరాలు నిండిన వారి నుండి 50 సంవత్సరాల వయసు ఉన్న వారికి నెలకు 1500 రూపాయల హామీ నూతన ఓటర్లను ఆకర్షించిందని అందుకే పోలింగ్ స్టేషన్లకు పోటెత్తారని చెప్తున్నారు .సామాజిక పింఛన్లు పొందుతున్న వృద్ధులు వికలాంగులకు కూటమి ఇచ్చిన 4000 రూపాయల హామీకి ఆకర్షతులయ్యారని చెప్తుంటే, అధికార పార్టీ మాత్రం అవ్వతాతలు చంద్రబాబు హామీలను నమ్మే పరిస్థితిలో లేరని వారి మద్దతు తమకే ఉందని ప్రచారం చేస్తున్నారు. ఇలా ఎవరికి తోచిన విధంగా వారు గెలుపు మాదంటే మాది అంటూ వాదనలు, ప్రతి వాదనలు, బెట్టింగులతో నియోజకవర్గంల్లో హల్చల్ చేస్తున్నారు . అధికార ప్రతిపక్ష పార్టీల నేతల భవిష్యత్తు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. మరికొన్ని రోజుల్లో ఎవరి భవిష్యత్తు ఏంటో తెలియనుంది. 2014 ఎన్ని కల్లో టిడిపి జనసేన ఉమ్మడిగా పోటీ చేశాయి రాష్ట్ర విభజన జరగటంతో నూతన రాష్ట్రానికి అనుభవం కలిగిన నాయకులు కావాలని ఆంధ్రులందరూ చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలిపారు. 2019 ఎన్నికల తీరును పరిశీలిస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పలు హామీలు ఓటర్లను ప్రభావితం చేశాయి. సిపిఎస్ రద్దు, పిఆర్సి పెంపు ఇతర సదుపాయాలు ఉద్యోగులను ఆకర్షించాయి. ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన ప్రధాన హామీతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు గుంప గుత్తుగా వైసీపీ ఖాతాలో చేరాయి. కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల పై ఉక్కు పాదం మోపి అణచి వేతలకు పాల్పడ్డారని ఉద్యోగులు ప్రస్తుత ఎన్నికలలో కూటమికి మద్దతు తెలిపారని ప్రచారం జోరుగా సాగుతుంది.మరోవైపు జనసేన పార్టీ టిడిపికి మద్దతు ఇవ్వకుండా ఒంటరిగా పోటీ చేయటం వంటి అంశాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చాయి.ప్రస్తుత 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమిగా ఏర్పడటం, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు అధికార పార్టీకి వ్యతిరేకంగా మారటం కూటమికి అనుకూలిస్తాయని అంచనాలు వేస్తున్నారు.నిరుద్యోగులు, యువత కూటమి ఇచ్చిన హామీల వైపు మొగ్గు చూపారని కూటమి నేతలు చెబుతుండగా అధికార పార్టీ మాత్రం యువతకు జగన్ పై క్రేజ్ ఉందని అందుకే పోలింగ్ స్టేషన్లకు యువత పెద్ద ఎత్తున తరలివచ్చారని చెప్తున్నారు ఇలా అనేక రకాల పరిశీలన చేసిన అనంతరం అధికార పార్టీపై కొంత అసహనం ఉండటం సహజమే.. అయితే ప్రజల్లో ఉన్న అసహనం ఓట్లను ప్రభావితం చేసే స్థాయిలో ఉందో లేదో అనేది మరో 20 రోజుల్లో తేల నున్నది. కూటమి ఇచ్చిన హామీలు, జనసైనికులు పనితీరు నిరుద్యోగులు ఉద్యోగ సంఘాలు, మహిళలు ఏ స్థాయిలో కూటమికి అండగా ఉండారనేది వేచి చూడాల్సిందే.ఏది ఏమైనా ప్రస్తుతం జరిగిన సార్వత్రిక ఎన్నికల సరళి చూస్తుంటే వాటర్ నాడి అందుకోవడంలో క్లిష్టత ఏర్పడింది. ఏది ఏమైనప్పటికీ ఫలితాలు తెలుసుకొనేందుకు జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే తప్ప సోషల్ మీడియా లో వచ్చే ఎగ్జిట్ పోల్స్ ను నమ్ముకుంటే నట్టేట మునగటం ఖాయంగా కనిపిస్తుంది.

# అనాధలకు రోటరీ క్లబ్ అన్నదానం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వేటపాలెం రైల్వే స్టేషన్ ఆవరణలో అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు బట్ట మోహన్ రావు మాట్లాడుతూ అన్నంతోనే మనిషి సంతృప్తి చెందు తాడని, అభాగ్యులు, నిరుపేదలు, అనాధలు ఆకలితో ఉన్నారని, వారికి సంతృప్తికరమైన భోజనాన్ని అందిం చడం రోటరీ రోటరీ లక్ష్యమని అన్నారు. రిటైర్డ్ ఎల క్ట్రిసిటీ ఏఈ ఏరాసు గణపతి మాట్లాడుతూ అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని స్పాన్సర్ చేయటం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. భవిష్యత్తులో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. రోటరీ కార్యదర్శిఎవి సురేష్ బాబు, సీనియర్ సభ్యులు ప్రతి వెంకట సుబ్బారావు, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు పిచ్చుక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17 నుండి అమ్మవారి జయంతి వేడుకలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసియున్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఈనెల 17,18 తేదీలలో జరుగుతాయని దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా బుధవారం తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో,ఆర్యవైశ్యుల సహాయ సహకారాలతో జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడతాయన్నారు.శ్రీ వాసవి అమ్మవారి మూలవిరాట్ విగ్రహ ప్రతిష్టాపన జరిగి 60 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మొదటిసారిగా అమ్మవారికి జయంతి రోజు పుష్పయాగ మహోత్సవం జరుగుతుందన్నారు.దంపతుల సమేతంగా అమ్మవారికి పూజలు సమర్పించి,పుష్పయాగ ఫలితం పొందవలెనని ఆయన కోరారు.భక్తులు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా విచ్చేసి రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొని వాసవి అమ్మవారి జయంతి మరియు



రథోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సాయిబాబా కోరారు.తొలి రోజు 17వ తేదీ బింది తీర్థంతో అమ్మవారి మూల విరాట్ కు నవరస ఫల సహిత పంచామృతలతో సహస్ర కలశాభిషేకం జరుగుతుందన్నారు. అనంతరం దేవస్థానం మహిళా కమిటీ సభ్యులు చే అమ్మవారికి సహస్రనామ పారాయణ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాత్రి 7 గంటలకు మహిళలచే అమ్మవారికి సామూహిక మల్లెల పూజ జరుగుతుందన్నారు.రెండవ రోజు 18 వ తేదీ అమ్మవారి పుష్పయాగం,పూలతో ఆర్యవైశ్యులందరూ దంపతుల సమేతంగా ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుండి ఊరేగింపు జరుగుతుందన్నారు.అనంతరం దేవస్థానంలో శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతులు శ్రీ శ్రీ శివ స్వామిజీ నేతృత్వంలో పుష్పయాగ మహోత్సవం ప్రారంభమవుతుందన్నారు.మధ్యాహ్నం 11 గంటలకు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన పూజ నిర్వహించబడుతుందన్నారు.సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవారి దివ్య రథోత్సవం జరుగుతుం దని ఆయన పేర్కొన్నారు.దివ్యరథోత్సవం పూజలో ఆరుగురు దంపతులు పాల్గొని పూజలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

# సినీ సంగీత గాన ద్రష్ట సునీత ఉపద్రష్ట





ఈ వేళలో నీవు ఏం చేస్తు ఉంటావో అనుకుంటూ ఉంటాను ప్రతి నిమిషమూ నేను అన్న పాట తో యువతి యువకుల గుండెను దోచేసింది. దూరాన ఉంటూనే తన రాగజాలంతో ఏదో మాయ చేసింది. వేవేల మైనాల గానం వింటే మనసు ఎగిరే పావురమై గమకాల గగనంలో విహరిస్తుంది. అలసిన మనస్సు సేద తీరటానికి రాగాల తీరం వైపు ఎగిరిపోతే ఎంతో బాగుటుంది కదా! ఆ గొంతు వెండి తెరపై కనిపిస్తుంది. నాయిక భావాలని రాగాలుగా మార్చి సుస్వరంలో పలికిస్తుంది ఆ ముదిత, అమె సినీ సంగీత గాన ద్రస్ట ఉప్రద్రష్ట సునీత. ఉపద్రష్ట నరసింహారావు, సుమతి దంపతులకు గుంటూరులో జన్మించింది. శాస్త్రీయ సంగీతాన్ని లలిత సంగీతాన్ని ఆభ్యసించింది. సాంస్కృతిక వ్యవహారాలు, మంత్రిత్వ (ప్రభుత్వ విభాగం) శాఖ, ఢిల్లీ వారి వద్ద నుండి, జానపద పాటలు కోసం ఢిల్లీలో మొదటి జాతీయ అవార్డు అందుకొంది 1994 సంవత్సరములో లలిత సంగీతం విభాగంలో ఆల్ ఇండియా రేడియో నుండి. జాతీయ స్థాయిలో బహుమతిని గెలుచుకున్నది శశి ప్రీతం సంగీత దర్శకత్వంలో గులాబి సినిమా కోసం సిరివెన్నెల సీతారామశాస్త్రి రచించిన ఈ వేళలో నీవు ఏం చేస్తు ఉంటావు అనే పాట మొదటిసారిగా సినిమాలలో నేపథ్యగాయనిగా ప్రవేశించింది.

శశి ప్రీతం సంగీత దర్శకత్వంలో గులాబి సినిమా కోసం సిరివెన్నెల సీతారామశాస్త్రి రచించిన ఈ వేళలో నీవు ఏం చేస్తు ఉంటావు అనే పాటతో ఈ గాయని గానం గుభాళించింది. టెలివిజన్ చిత్రం అంతరంగాలు కోసం ఉత్తమ నేపథ్య గాయనిగా 1999 సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి నంది అవార్డును అందుకొంది. వెండి తెర నాయికలకు తన గాత్ర దానం చేస్తూ డబ్బింగ్ ఆర్టిస్టుగా ఎన్నో బహుమతులను అందు కున్నది, బాపుగారి ప్రశంశలు నాకు ఎంతో విలువైన బహుమతి అని పాడుతా తియ్యగా వేదిక పై తన ప్రతిస్పందన తెలియజేసింది. 1999 సంవత్సరంలో: ఉత్తమ నేపథ్య చిత్ర గాయనిగా 1999 సం.లో వంశీ బర్కిలీ అవార్డు. 2000 సం.లో : భరత ముని అవార్డు. 2002 సం.లో: నంది ఉత్తమ డబ్బింగ్ కళాకారిణులు 2003 సం.లో జయం చిత్రానికి: నంది ఉత్తమ నేపథ్య గాయనీ సం.లో అతడే ఒక సైన్యం - నాపాట తేటతెలుగు పాట అనే పాట. 2004 సం.లో నంది ఉత్తమ డబ్బింగ్ కళాకారిణి ఆనంద్ (కమలినీ ముఖర్జీకి గాత్ర దానం చేసినందుకు) 2005 సం.లో : నంది ఉత్తమ డబ్బింగ్ కళాకారిణి - పోతే పోనీ 2006 : సం.లో .నంది ఉత్తమ నేపథ్య గాయనీ గోదావరి 2011 సం.లో : నంది ఉత్తమ డబ్బింగ్ కళాకారి ణి దూకుడు 2012 : నంది ఉత్తమ డబ్బింగ్ కళాకారిణి - శ్రీరామరాజ్యం (సినిమా) - (నయనతారకి గాత్ర దానం చేసినందుకు) (2010) - ఉత్తమ నేపథ్య గాయనిగా ఫిలింఫేర్ అవార్డు సినిమా పాట ఎం సందేహం లేదు కోసం ఊహలు గుసగుసలాడే కోసం తెలుగు (2014) - ఉత్తమ నేపథ్య గాయనిగా ఫిలింఫేర్ అవార్డు. తనదైన ప్రత్యేక శైలి తో కఠోర సాధనతో ఈ స్థాయికి చేరింది. సుమారు 500 సినిమాలకు డబ్బింగ్ కళాకారిణిగా పనిచేసింది. తమన్నా, అనుష్క, సౌందర్య, జెనీలియా, శ్రీయా సరన్, జ్యోతిక, ఛార్మి, నయనతార, సదా, త్రిష, భూమిక, మీరా జాస్మిన్, లైలా, స్నేహ, సోనాలి బెంద్రే, కమలినీ ముఖర్జీ, కత్రినా కైఫ్ మొదలైన వారికి గాత్రదానం (వాయిస్ ఓవర్) ఇచ్చింది. గాయనిగా గాత్రదాత గా (డబ్బింగ్ ఆర్టిస్ట్) బుల్లి తెరపై అనేక కార్యక్రమాలు నిర్వహించిన ప్రయోక్తగా బుల్లి తెరపై నిర్వహించె పలు కార్యక్రమాల న్యాయనిర్ణేతగా దేశ విదేశాలలో అనేక గాత్ర కచేరిలు, ప్రముఖగాయని గాయకులతో కలిసి సంగీత కార్యక్రమాలలో పాల్గొంటూ తన బహుముఖ ప్రతిభను చాటుతోంది. అవును నిజం ఆ పాటంటె తెలుగు శ్రోత్రలకు ఎంతో ఇష్టం. ఆ పాట ఆ పాట విన్న మరుక్షణం గుర్తించింది తెలుగు సినీ సంగీత లోకం. ఏం సందేహం లేదు అ పాట పదహారణాల తేటతెలుగు పాట తేనెలొలుకు పాట, పూలతోటలకు పరిమళ మిచ్చే ఘుమ ఘుమ పాట కన్నతల్లులను నిద్దుర వుచ్చే ఊయల పాట.. దైవాన్ని మేలుకొలిపే దీపధూపాల పాట.. పడుచు గుండె ప్రాంగణాలలో మోగుతున్న పాట.. అందరు మెచ్చే పాట పైరగాలి పాఠశాలలో నేర్చుకున్న పాట.. కోకిలమ్మ కళాశాలలో చదువుకున్న పాట.. ప్రకృతి నేర్పిన పాట. పదాలు సరిగమలతో విన్యాసాలు చేస్తుంది. చక్కని అక్కాతి దాల్చిన పాట మనస్సు గెలిచిన పాట .మన మోడ్రన్ మెలోడి కోయిలమ్మ పాట. సునీత ఉప ద్రష్ట ఇంకా ఇంకా మీ పేరు ప్రతిష్టలు పెరగాలని సూర్యచిత్ర జన్మదిన శుభాకాంక్షలు.




- శ్రీధర్ వాడవల్లి

APPSC Group -1 Prelims General Studies

# సైన్స్ & టెక్నాలజి

ఇటీవల కాలంలో APPSC,TSPSC ప్రశ్నాపత్రాలో కాన్సెప్ట్‌బేస్ట్ ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. 17-3- 2024న జరిగిన Group-I ప్రశ్నాపత్రంలోని సైన్స్ & టెక్నాలజి ప్రశ్నలను, జవాబులను ప్రజ్ఞ పాఠకుల అవగాహన కొరకు అందిస్తున్నాం.

(గత వారం తరువాయి...)

**61. విత్తన ఖజానా (సీడ్ వార్ట్ ్స) గురించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. స్వాల్‌బార్డ్ గ్లోబల్ సీడ్ వాల్ట్ సదుపాయం అనేది నార్వేజియన్ స్పిట్స్‌బెర్గెన్ ద్వీపంలో ఏర్పాటు చేయడం జరిగింది మరియు ఇది ప్రపంచంలోనే అతి పెద్ద సురక్షితమైన సీడ్ స్టోరేజ్ వాల్ట్.
2. భారతదేశం యొక్క సీడ్ వాల్ట్ లడఖ్‌లోని చాంగ్ లాలో ఎత్తైన పర్వత మార్గంలో ఉంది.
3. ఇండియన్ సీడ్ వాల్ట్ అనేది నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్ మరియు డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై ఆల్టిట్యూడ్ రీసెర్చ్ సంయుక్తంగా నిర్మించాయి.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?

1. 1 మరియు 2 మాత్రమే
2. 1 మరియు 3 మాత్రమే
3. 2 మాత్రమే
4. పైవేవీ కాదు.

**62. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం 2024 సందర్భంగా రామ్‌సర్ సైట్ల జాబితాకు కొత్తగా జోడించబడిన భారతదేశంలోని ప్రాంతాలను గుర్తించండి.**

1. కర్రివెట్టి పక్షుల అభయారణ్యం
2. థోల్ సరస్సు వన్యప్రాణుల అభయారణ్యం
3. పిచ్చవరం మడ అడవులు
4. మగడి కెరె కన్జర్వేషన్ రిజర్వ్
5. ఖిందావాస్ వన్యప్రాణుల అభయారణ్యం

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి –

1. 1 మరియు 3 మాత్రమే
2. 2 మరియు 4 మాత్రమే
3. 1 మరియు 4 మాత్రమే
4. 1 మరియు 5 మాత్రమే

**63. ఉమెన్ ఇంజినీర్డ్ శాటిలైట్ (WESAT) గురించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. లాల్ బహదూర్‌శాస్త్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, కేరళలోని మహిళా విద్యార్థులచే పూర్తిగా రూపొందించబడిన మరియు అభివృద్ధి చేయబడిన మొదటి భారతీయ ఉపగ్రహం (WESAT)
2. 1 జనవరి, 2024 సెకండరీ పేలోడ్‌లలో ఒకటిగా PSLV-C58/XPoSAT మిషన్‌లో (WESAT) ప్రయోగించబడినది.
3. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో వర్షపాతం భూగర్భ జలాలను ఎలా నింపుతుందో అధ్యయనం చేయడానికి వెసాట్ (WESAT) ఉద్దేశించబడినది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. పైవన్నీ

**64. ఈ క్రింది వాటిలో 2050 నాటికి ఉద్గార తగ్గింపు లక్ష్యాన్ని సాధించేందుకు వ్యవసాయ ఉద్గారాలపై పన్ను విధించాలని ప్రతిపాదించిన ప్రపంచంలోని మొదటి దేశం ఏది?**

1. న్యూజిలాండ్ 2. మెక్సికో
3. బ్రెజిల్ 4. అర్జెంటీనా

**65. Garbhini-GA2 గురించి క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1.ఇది రెండవ మరియు మూడవ త్రైమాసికంలో గర్భిణీ స్త్రీలలో పిండం యొక్క వయస్సును ఖచ్చితంగా నిర్ణయించే మొదటి భారతీయ-నిర్దిష్ట కృత్రిమ మేధస్సు (ఏఐ) మోడల్

2. Garbhini-GA2 ని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాసు మరియు ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ & టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (THSTI), ఫరీదాబాద్‌లోని పరిశోధకులు అభివృద్ధి చేసారు.

పై ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. 1 మాత్రమే
2. 2 మాత్రమే
3. 1 మరియు 2 రెండూ
4. పైవేవీ కాదు

**66. కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (CDSCO), మార్కెట్ ఆమోదం పొందిన భారత దేశం యొక్క మొట్టమొదటి దేశీయంగా అభివృద్ధి చేయబడిన CAR-T సెల్ థెరపీని గుర్తించండి**

1. NexCAR19
2. TECARTUS
3. IND YESCARTA
4. BREYANZI-BH

**67. ఇస్రో యొక్క పిఎస్ఎల్‌వి-సి58 మిషన్‌లో అంతరిక్షంలో విజయవంతంగా ప్రదర్శించబడిన స్వదేశీ గ్రీన్ ప్రొపల్షన్ సిస్టమ్ గురించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. దీనిని డిఆర్‌డిఓ యొక్క టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ పథకం క్రింద బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసింది.
2. గ్రీన్ ప్రొపల్షన్ సిస్టమ్ అనేది ఒక వినూత్న సాంకేతికత, తక్కువ కక్ష్య స్థలం (లో ఆర్బిట్ స్పేస్)లో ఉపయోగపడే నాన్ టాక్సిక్ మరియు పర్యావరణ అనుకూల ప్రొపల్షన్ సిస్టమ్.




3. గ్రీన్ ప్రొపల్షన్ సిస్టమ్ అధిక థ్రస్ట్ అవసరాలతో అంతరిక్ష యాత్రలకు అనువైనది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. పైవన్నీ

**68. ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ (IREDA) పునరుత్పాదక ఇంధన రంగంలో ఆవిష్కరణలు మరియు పరిశోధనల కోసం ఈ క్రింది వాటిలో దేనితో అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది?:**

1. ఐఐటి మద్రాసు
2. ఐఐటి గువహటి
3. ఐఐటి భువనేశ్వర్
4. ఐఐటి బాంబే

**69. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జిఐఐ) 2023 ప్రకారం గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం తన 40వ స్థానాన్ని నిలుపుకుంది.
2. విప్రో నివేదిక 2022 ప్రకారం, ప్రపంచంలో రెసిడెంట్ పేటెంట్ ఫైలింగ్ కార్యకలాపాల పరంగా భారతదేశం 7వ స్థానంలో ఉంది.
3. నెట్‌వర్క్ రెడీనెస్ ఇండెక్స్ (ఎన్ఆర్ఐ) 2023 నివేదిక ప్రకారం భారతదేశం 2019 నాటి 79వ స్థానం నుండి 2023లో 60వ స్థానానికి చేరి తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది.
4. ఇంటర్నేషనల్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండెక్స్ 12వ ఎడిషన్ ప్రకారం గ్లోబల్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండెక్స్ 2024లో 55 దేశాలలో భారతదేశం 42వ స్థానాన్ని పొందింది.

పై ప్రకటనలలో ఏవి తప్పు?

1. 1,2 మరియు 4
2. 2,3 మరియు 4
3. 2 మరియు 4 మాత్రమే
4. పైవేవీ కావు

**70. కల్పకం వద్ద 500 మెగావాట్ల సామర్థ్యం గల భారతదేశ స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ (పిఎఫ్‌బిఆర్) అభివృద్ధి చేసిన సంస్థ ఏది?**

1. బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్)
2. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ & ఫ్యూయల్ రీసెర్చ్
3. ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్
4. భారతీయ నాభికీయ విద్యుత్ నిగమ్ లిమిటెడ్

1. 1 మరియు 2
2. 2 మరియు 3
3. 1 మరియు 3
4. 2 మాత్రమే

**71. ఈ క్రింది వానిలో లిగో-ఇండియా ప్రాజెక్టులో భాగంగా లిగో ల్యాబొరేటరీకి సహకరిస్తున్న ప్రముఖ సంస్థలను గుర్తించండి :**

1. ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్లాస్మా రీసెర్చ్, (ఐపిఆర్), గాంధీనగర్.
2. కెప్లర్స్ అబ్జర్వేటరీ & రీసెర్చ్ సెంటర్, హర్యానా.
3. ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ & ఆస్ట్రోఫిజిక్స్, పూణే
4. రాజా రామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఇండోర్.
5. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ & టెక్నాలజీ, తిరువనంతపురం

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి

1. 1,2 మరియు 3
2. 2,3 మరియు 5
3. 1,3 మరియు 4
4. 2,3 మరియు 4

**72. 2029 నాటికి భూమి కక్ష్యకు చేరువలో ఉన్న గాడ్ ఆఫ్ కేయాస్ గ్రహశకలంలోని భౌతిక మార్పులను అధ్యయనం చేసే నాసా యొక్క స్పేస్ క్రాఫ్ట్‌ను గుర్తించండి.**

1. OSIRIS-APEX
2. New Shepard
3. Voskhod
4. Pioneer 13

**73. ఈ క్రింది వారిలో సైన్స్ విభాగంలో పిహెచ్.డి. పొందిన మొదటి భారతీయ మహిళ ఎవరు?**

1. కమలా సోహూని
2. ఆనందీబాయి జోషి
3. జానకీ అమ్మాళ్
4. మహారాణి చక్రవర్తి

**74. కొలొరెక్టల్ క్యాన్సర్ చికిత్స కోసం పునరుత్పాదక వనరుల నుండి స్మార్ట్, బయోడిగ్రేడబుల్, నేచురల్ పాలిమర్ – ఆధారిత నానోపార్టికల్స్‌ను ఏ పరిశోధకులు అభివృద్ధి చేసారు?**

1. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మండి.
2. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాంబే.
3. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాసు
4. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ & రీసర్చ్, తిరుపతి.

**75. సన్ హాలోకి సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. సన్ హాలో అనేది వాతావరణంలో తేలియాడే మిలియన్ల షట్కోణ మంచు స్ఫటికాలలో సూర్యకాంతి వక్రీభవనం కారణంగా సంభవించే ఒక ఆప్టికల్ దృగ్విషయం.
2. సన్ హాలో సూర్యుని చుట్టూ సుమారు 22 డిగ్రీల వ్యాసార్ధంతో రింగ్ రూపాన్ని తీసుకుంటుంది.
3. సన్ హాలో ప్రత్యేకంగా క్యుములోనింబస్ మేఘాల ద్వారా ఉత్పత్తి చేయబడుతుంది. ఇవి సన్నగా, వేరు చేయబడిన వెంట్రుకలు లాంటి మేఘాలు.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. 2 మరియు 3 మాత్రమే

**76. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :**

ప్రకటన–1: పగడపు దిబ్బలను తరచుగా రైన్ ఫారెస్ట్ ఆఫ్ ది సి అని పిలుస్తారు.

ప్రకటన–2: పగడపు దిబ్బలు తుఫానుల సమయంలో అలల శక్తిని మరియు తుఫానులను విచ్ఛిన్నం చేస్తాయి, తద్వారా తీరకోతను నివారిస్తుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. ప్రకటన–1 మరియు ప్రకటన–2 సరైనవి మరియు ప్రకటన–1కి ప్రకటన–2 సరైన వివరణ
2. ప్రకటన–1 మరియు ప్రకటన–2 సరైనవి మరియు ప్రకటన–1కి ప్రకటన–2 సరైన వివరణ కాదు.
3. ప్రకటన–1 సరైనది కాని ప్రకటన–2 తప్పు.
4. ప్రకటన–1 తప్పు కాని ప్రకటన–2 సరైనది.

**77. 30 బై 30 చొరవకు సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1.30 బై30 అనేది నికర జీరో లక్ష్యాన్ని సాధించడానికి 2030 నాటికి కనీసం 30% శక్తి అవసరాలను పునరుత్పాదక వనరుల ద్వారా తీర్చాలని నిర్ధారించు కోవటానికి ప్రభుత్వాల కోసం ఒక ప్రపంచ చొరవ.

2. 30 బై 30 చొరవ హై యాంబిషన్ కోయలిషన్ (హెచ్ఏసి) ఫర్ నేచర్ & పీపుల్ ద్వారా ప్రారంభించబడినది.

3. హై ఆంబిషన్ కోయలీషన్ (హెచ్ఏసి)లో చేరిన బ్రిక్స్ దేశాల్లో భారతదేశం మొదటిది.

పై ప్రకటనలలో ఏది సరైనది?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. పైవన్నీ

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 61)4 | 62)3 | 63)1 | 64)1 | 65)3 |
| 66)1 | 67)4 | 68)3 | 69)4 | 70)4 |
| 71)3 | 72)1 | 73)1 | 74)1 | 75)1 |
| 76)2 | 77)2 | | | |

# వైసిపి నేత పిన్నిబోయిన సుందర్‌సింగ్ పై రౌడీ షీట్ తెరవాలి:నరేంద్రవర్మ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: పడమర పిన్నిబోయిన వారిపాలెంలో 14.05.2024 సాయంత్రం 6:30-7:30 ప్రాంతంలో కరెంటు ఆపి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని వైసీపి అల్లరి మూకలు పెట్రోల్ పోసి తగులబెట్టిన ఘటనపై బాపట్ల నియోజకవర్గ టీడీపి,జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు మీడియాతో మాట్లాడుతూ 92% రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైన పడమర పిన్నిబోయిన వారి పాలెంలో వైసీపి మూకలు టీడీపి కార్యకర్తలపై భౌతిక దాడులకు తెగపడటం దుర్మార్గమని, నందమూరి తారక రామారావు విగ్రహాన్ని తగులబెట్టడం వైసీపి అరాచక పాలనకు పరాకాష్టగా అభివర్ణించారు. కేవలం నాలుగు దఫాలుగా బాపట్ల నియోజకవర్గంలో ఓడిపోతూ వస్తోన్న టీడీపీ ఈ సారి గెలవబోతోందనే అక్కసుతో ఇలాంటి దుశ్చర్యలకు వైసీపి గూండాలు పాల్పడటం పై మండిపడ్డారు. నర్రా ఏడుకొండలు అనే టీడీపి కార్యకర్తపై వైసీపి గూండాలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచారని ఆయన గుంటూరు ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ కూడా తమ కారుని తామె తగులబెట్టుకుని, మహిళలు తగులబెట్టారని ఆరోపిస్తూ అక్రమ కేసులు పెట్టడంపై ఆయన మండిపడ్డారు. గొడవలన్నిటికీ మూలకారణమైన స్థానిక వైసీపి జడ్పిటిసి పిన్నిబోయిన సుందర్ సింగ్ పై రౌడీ షీట్ ఓపెన్ చెయ్యాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఎన్నికలను కేవలం ఒక మంచి నాయకుడిని, మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే ప్రజాస్వామ్య బద్ధమైన ప్రక్రియగానే చూడాలి తప్ప, ప్రశాంతమైన పల్లెల్లో అశాంతిని నెలకొల్పకూడదని వైసీపి శ్రేణులకు వేగేశన నరేంద్ర వర్మ రాజు హితవుపలికారు.

# గొప్ప సంకల్పంతో ప్రజలు ఓటు వేశారు:జిల్లా కలెక్టర్



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వ్యాప్తంగా సాదారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాషా వెల్లడించారు. రీపోలింగ్ కు అవకాశం లేకుండా అందరి సహకారంతోనే ఎన్నికల ప్రక్రియ జయప్రదం చేశామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి స్థానిక కలెక్టరేట్ లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే గొప్ప సంకల్పంతో ప్రజలు ఓటు వేశారని, అందుకే పోలింగ్ శాతం పెరిగిందని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్ కు జిల్లాలో ఎలాంటి అవాంతరాలు జరుగలేదన్నారు. ముఖ్యంగా ఎన్నికల నిర్వహణకు సమర్థంగా పనిచేసిన ఆర్వోలు, ఏఆర్వోలు, ఉద్యోగులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా సహకరించిన ఉద్యోగులు, పోలీసులు, మీడియా వారిని అభినందించారు. వేమూరు అసెంబ్లీ నియోజకవర్గంలో-1,70,666మంది ఓట్లు వేయగా 86.43% పోలింగ్ నమోదయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు. అలాగే రేపల్లె నియోజకవర్గంలోనూ-1,87,673 మంది ఓట్లు వేయగా 82.59% పోలింగ్ నమోదైందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో-1,58,500 మంది ఓట్లు వేయగా 83.02% పోలింగ్ నమోదైందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో-2,00,264 మంది ఓట్లు వేయగా 87.32% పోలింగ్ నమోదైందన్నారు. అద్దంకి నియోజకవర్గంలో-2,15,375మంది ఓట్లు వేయగా 88.25% పోలింగ్ నమోదైందన్నారు. చీరాల నియోజకవర్గంలో-1,67,466మంది ఓట్లువేయగా 82.61% పోలింగ్ నమోదైందన్నారు. బాపట్ల జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో 10,99,944 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 85.15% పోలింగ్ నమోదైందన్నారు. పోలింగ్ రోజున రాత్రి 6 గంటలు దాటిన తర్వాత కూడా 250 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు క్యూలో ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని వివరించారు. గత ఎన్నికల కంటే ప్రస్తుతం పోలింగ్ శాతం జిల్లాలో బాగా పెరిగిందన్నారు. స్ట్రాంగ్ రూముల కు తరలించిన పోలింగ్ యంత్రాలను అభ్యర్థుల సమక్షంలో సీల్ వేశామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ వరకు జిల్లాలో ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని ఆయన కోరారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు భారత ఎన్నికల కమిషన్ నిబంధనలు అనుసరించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోలింగ్ ప్రక్రియ బాపట్ల జిల్లాలో ప్రశాంతంగా సాగిందని జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా పోలింగ్ జరగ్గా, ప్రజలంతా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ అనంతరం పోలింగ్‌యంత్రాలు సురక్షితంగా స్ట్రాంగ్ రూమ్ కు చేరాయిని, అభ్యర్థుల సమక్షంలో సీల్ వేసే ప్రక్రియ బాగా జరిగిందన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల బయట వైపు మాత్రమే చిన్న ఘర్షణలు జరిగాయన్నారు. పోలీసు బలగాలను తక్షణమే అక్కడకు పంపడంతో నివారించగలిగామని, కేసులు నమోదు చేశామన్నారు. వారికి 41 సెక్షన్ కింద నోటీసులిచ్చామని, 30 కేసులు నమోదు చేసి అందులో 241 మందిని ముద్దాయిలుగా చేర్చామన్నారు. కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి లా అండ్ ఆర్డర్ కింద మరో 43 కేసులు నమోదు చేసి, 262మందిని ముద్దాయిలుగా చేర్చామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద మరో 19కేసులు నమోదు చేసి, 30మందిని ముద్దాయిలుగా చేర్చామన్నారు. స్ట్రాంగ్ రూములకు మూడు అంచెల భద్రత కల్పించామన్నారు. భద్రత కోసం అదనపు ఎస్పీని అక్కడ నియమించామన్నారు. సిసి కెమెరాలు, టీవీల నిఘా ఓట్ల లెక్కింపు వరకు ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి:కలెక్టర్



బాపట్ల జిల్లా వ్యాప్తంగా సాదారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా వెల్లడించారు. రీపోలింగ్ కు అవకాశం లేకుండా అందరి సహకారంతోనే ఎన్నికల ప్రక్రియ జయప్రదం చేశామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి స్థానిక కలెక్టరేట్ లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే గొప్ప సంకల్పంతో ప్రజలు ఓటు వేశారని, అందుకే పోలింగ్ శాతం పెరిగిందని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్‌కు జిల్లాలో ఎలాంటి అవాంతరాలు జరుగలేదన్నారు. ముఖ్యంగా ఎన్నికల నిర్వహణకు సమర్థంగా పనిచేసిన ఆర్వోలు, ఏఆర్వోలు, ఉద్యోగులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా సహకరించిన ఉద్యోగులు, పోలీసులు, మీడియా వారిని అభినందించారు. వేమూరు అసెంబ్లీ నియోజకవర్గంలో-1,70,666 మంది ఓట్లు వేయగా 86.43% పోలింగ్ నమోదయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు. అలాగే రేపల్లె నియోజకవర్గంలోనూ-1,87,673 మంది ఓట్లు వేయగా 82.59% పోలింగ్ నమోదైందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో-1,58,500 మంది ఓట్లు వేయగా 83.02% పోలింగ్ నమోదైందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో-2,00,264 మంది ఓట్లు వేయగా 87.32% పోలింగ్ నమోదైందన్నారు. అద్దంకి నియోజకవర్గంలో-2,15,375మంది ఓట్లు వేయగా 88.25% పోలింగ్ నమోదైందన్నారు. చీరాల నియోజకవర్గంలో-1,67,466మంది ఓట్లు వేయగా 82.61% పోలింగ్ నమోదైందన్నారు. బాపట్ల జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల లో 10,99,944 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 85.15% పోలింగ్ నమోదైందన్నారు. పోలింగ్ రోజున రాత్రి 6 గంటలు దాటిన తర్వాత కూడా 250 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు క్యూలో ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని వివరించారు. గత ఎన్నికల కంటే ప్రస్తుతం పోలింగ్ శాతం జిల్లాలో బాగా పెరిగిందన్నారు. స్ట్రాంగ్ రూములకు తరలించిన పోలింగ్ యంత్రాలను అభ్యర్థుల సమక్షంలో సీల్ వేశామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ వరకు జిల్లాలో ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని ఆయన కోరారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు భారత ఎన్నికల కమిషన్ నిబంధనలు అనుసరించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోలింగ్ ప్రక్రియ బాపట్ల జిల్లాలో ప్రశాంతంగా సాగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా పోలింగ్ జరగ్గా, ప్రజలంతా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ అనంతరం పోలింగ్ యంత్రాలు సురక్షితంగా స్ట్రాంగ్ రూమ్‌కు చేరాయిని, అభ్యర్థుల సమక్షంలో సీల్ వేసే ప్రక్రియ బాగా జరిగిందన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల బయట వైపు మాత్రమే చిన్న ఘర్షణలు జరిగాయన్నారు. పోలీసు బలగాలను తక్షణమే అక్కడకు పంపడంతో నివారించగలిగా మని, కేసులు నమోదు చేశామన్నారు. వారికి 41 సెక్షన్ కింద నోటీసులిచ్చామని, 30 కేసులు నమోదు చేసి అందులో 241 మందిని ముద్దాయిలుగా చేర్చామన్నారు. కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి లా అండ్ ఆర్డర్ కింద మరో 43 కేసులు నమోదు చేసి, 262 మందిని ముద్దాయిలుగా చేర్చామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద మరో 19 కేసులు నమోదు చేసి, 30 మందిని ముద్దాయిలుగా చేర్చామన్నారు. స్ట్రాంగ్ రూములకు మూడు అంచెల భద్రత కల్పించామన్నారు. భద్రత కోసం అదనపు ఎస్పీని అక్కడ నియమించామన్నారు. సిసి కెమెరాలు, టీవీల నిఘా ఓట్ల లెక్కింపు వరకు ఉంటు ందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్, ఎస్పీలకు అభినందన**

బాపట్ల జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను సమర్ధవంతంగా, ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌లను బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, సకాలంలో అన్ని చర్యలు తీసుకొని సమర్థవంతంగా వారు ఎన్నికలను నిర్వహించారని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ఇద్దరు అధికారులు విశేషంగా కృషి చేశారని ఆయన కొనియాడారు. బాపట్ల ప్రజానీకం తరపున వారిని అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు, చిత్రకారుడు జీవి పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

– విజేతగా కోటి ఫ్రెండ్స్, బహుమతి ప్రదానం –



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఉత్కంఠంగా ముగిశాయి.ఉప్పుగుండూరు గ్రామంలో అడ్వాన్స్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఎస్ఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో చీరాల కోటి ఫ్రెండ్స్ టీం విజేతగా నిలిచింది. బుదవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో చీరాల కోటి ఫ్రెండ్స్ స్టార్ బాయ్స్ రజానగరం జట్ల మద్య ఉత్కంఠంగా జరిగిన మ్యాచ్లో కోటి ఫ్రెండ్స్ విజేతగా నిలిచి ప్రదమ బహుమతి 30,116 అందుకొన్నాయి. రెండవ బహుమతి స్టార్ బాయ్స్ రజానగరం 20,116 మూడవ బహుమతి యువ లెవన్స్ ఒంగోలు 15, 116 నాల్గవ బహుమతి అడ్వాన్స్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ 10,116 అందుకొన్నాయి. విజేతలకు దాతలైన కొలకలూరి విజయ్, కొలకలూరి వినయ్. కొంజేటి సురేష్, మాదాసు రాంబాబు చేతులమీదుగా బహుమతులు అందించారు.

